క్లుప్తంగా

ఘనంగా ఫ్రెండ్‌షిప్‌డే



సిరికొండ: మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు ఫ్రెండ్ షిప్‌డే ఆంగ్ల అక్షరాల క్రమంలో కూర్చొని శుభాకాంక్షలు తెలిపారు.

పోస్టర్ల ఆవిష్కరణ



నిజామాబాద్‌నాగారం: నగరంలోని బీసీ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఆదివారం 'ఓబీసీల మహాసభ చలో అమృత్‌సర్' వాల్‌పోస్టర్లను సంఘం ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ఓబీసీలను ఏకం చేస్తూ బీసీల డిమాండ్లను సాధించే దిశగా ఉద్యోగులందరూ ఏకం కావాలని మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. త్వరలో అమృత్‌సర్‌లో నిర్వహించనున్న సభకు బీసీలందరూ తరలిరావాలని కోరారు. బీసీ సంఘం అధ్యక్షుడు నరాల సుధాకర్, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కరిపే రవీందర్, సలహాదారులు ఆకుల ప్రసాద్, చిట్టి నారాయణరెడ్డి, చంద్రమోహన్, విట్టల్ ప్రభాకర్, సుమన్, శ్రీధర్, కోయాడ శంకర్, బసవరాజ్, దర్శనం దేవేందర్, బాలయ్య పాల్గొన్నారు.

శ్వేతపత్రం విడుదల చేయాలి


అంగరి ప్రదీప్

నిజామాబాద్‌నాగారం: దళితుల జీవన స్థితిగతులపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అంగరి ప్రదీప్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్రాలకు ఎస్సీ వర్గీకరణ చేసుకునే వెసులుబాటును సుప్రీంకోర్టు ఇచ్చిన నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆర్డినెన్స్ తీసుకువస్తామన్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో దళితుల స్థితిగతులపై సమగ్ర అధ్యయనం చేసి అందరి సందేహాలను నివృత్తి చేసిన తర్వాతనే వర్గీకరణపై ముందుకెళ్లాలని, లేనిపక్షంలో గతంలో చంద్రబాబుకు పట్టిన గతే మళ్లీ పునరావృతం అవుతుందని హెచ్చరించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



ఖలీల్‌వాడి: నగరంలోని కోటగల్లిలో ఆదివారం నిర్వహించిన పీవోడబ్ల్యూ మహాసభలో నిజామాబాద్ నగర కమిటీ నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. నగర అధ్యక్షురాలుగా నీలం లక్ష్మి, ఉపాధ్యక్షురాలుగా ఆకుల సబిత, ప్రధాన కార్యదర్శిగా గొంట్యాల సంజన, సహాయ కార్యదర్శిగా శాంతక్క, కోశాధికారిగా పొన్ను మానస, కార్యవర్గ సభ్యులుగా ఉమారాణి, రాజ్యలక్ష్మి, తంకడి రేఖ, మశాల్కర్ సురేఖ, ఆనంతక్క, వనమాల మాధవి, గంగా, పావని, లక్ష్మి ఎన్నికయ్యారని జిల్లా అధ్యక్షురాలు ఆకుల అరుణ తెలిపారు. అంతకుముందు నగరంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని పలు తీర్మానాలు చేశారు.

మధ్యాహ్న భోజనాన్ని ప్రయివేటీకరించొద్దు



నిజామాబాద్‌అర్బన్: ప్రభుత్వ బడుల్లో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రయివేటీకరించొద్దని మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చక్రపాణి కోరారు. ఈమేరకు నగరంలో ఆదివారం ఎండీఎం కార్మికులతో కలిసి ఆయన ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిత్యవసర సరుకుల ధరలు పెరిగినా, సకాలంలో బిల్లులు రాకపోయినా కార్మికులు విద్యార్థుల కోసం భోజనం అందిస్తున్నారన్నారు. అయినాకూడా ప్రభుత్వం పథకాన్ని ప్రయివేటుపరం చేయాలని ఆలోచించడం సరికాదన్నారు. ఈనేపథ్యంలో నగరానికి విచ్చేసిన సీపీఐ ఎమ్మెల్యే కూనం సాంబశివరావుకు వారు వినతిపత్రం అందించారు.

స్వర్ణామృతప్రాశన పంపిణీ

నందిపేట్ (ఆర్మూర్): నందిపేట మండల కేంద్రంలోని కేదారేశ్వర ఆశ్రమంలో ఆదివారం చిన్నారులకు ఆశ్రమ కమిటీ సభ్యులు స్వర్ణామృతం పంపిణీ చేశారు. స్వర్ణామృతంతో పిల్లల్లో మేధాశక్తితో పాటు చురుకుదనం కలుగుతుందని వారు తెలిపారు.

రోడ్లు ఇలా.. ప్రయాణం సాగేదెలా?




ఖానాపూర్ వద్ద రహదారులపై ఏర్పడ్డ గుంతల్లో నిలిచిన వర్షపునీరు

- గుంతలమయంగా ఖానాపూర్ రహదారులు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

నిజామాబాద్ రూరల్: నిజామాబాద్ మున్సిపల్‌లో విలీన గ్రామాల్లో రహదారులు అధ్వానంగా మారాయి. విలీన గ్రామమైన ఒకటో డివిజన్ ఖానాపూర్ గ్రామంలో రోడ్లు గుంతలమయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో వర్షాలు కురిసినపుడు వర్షపు నీరు గుంతల్లో నిలిచి, నీటి కుంటలను తలపిస్తున్నాయి. రోడ్లపై వర్షపు నీరు నిలిచి ఉండటంతో గుంతలు తెలియక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఖానాపూర్ మీదుగా నవీపేట్, గుండారం, తిర్మన్‌పల్లి, పాల్దా, జన్నేపల్లి గ్రామాలకు ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. అలాగే ఖానాపూర్ వైపు ఉన్న చుట్టుపక్కల గ్రామస్తులు జిల్లా కేంద్రానికి దూరం తక్కువ కావడంతో ఈరోడ్డు గుండానే వెళుతుంటారు. కానీ రహదారి గుంతలతో అధ్వానంగా మారడంతో వారికి ఇబ్బందులు తప్పడం లేదు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకువచ్చినా పరిష్కారం కావడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టి, సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

అధికారులు పట్టించుకోవడం లేదు..

గుంతల రోడ్డు సమస్యపై అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన ఫలితం లేకుండాపోతుంది. ప్రస్తుత వర్షకాలంలో ఖానాపూర్ గ్రామానికి వచ్చేపోయే వాహనదారులు రోడ్డు బాగాలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.

– కోర్వ గంగాధర్, ఒకటో డివిజన్ కార్పొరేటర్

నేటి చిత్రం..




మూలన పడ్డ బగ్గీ వాహనం

నిజామాబాద్ మున్సిపాల్ కార్పొరేషన్ పరిధిలో జరిగే బల్దియ కార్యక్రమాలను పరిశీలించడానికి గతంలో అధికారులు రూ.లక్షలు పోసి బగ్గి వాహనం కొనుగోలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో స్థానిక ఎమ్మెల్యే ఈ వాహనంలోనే నగరంలో పర్యటిస్తూ బల్దియా కార్యక్రమలను పరిశీలించేవారు. ప్రస్తుతం నూతన ప్రభుత్వం ఏర్పడి 9నెలలు గడుస్తోంది. కానీ ఇప్పటికీ వాహనాన్ని వాడుకలోకి తీసుకురావడం లేదు. దానిని కార్యాలయం సెల్లార్‌లో పార్కింగ్‌కు పరిమితం చేశారు. – సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

నిండుకుండలా చెక్‌డ్యాంలు

వేల్పూర్: రెండు వారాలుగా కురుస్తున్న వర్షాలకు వేల్పూర్ మండలంలో పెద్దవాగు, కప్పలవాగుపై ఉన్న చెక్‌డ్యాంలు వరద నీటితో నిండు కుండల్లా మారాయి. జూలై రెండో వారం వరకు కూడా లోటు వర్షం వల్ల చెక్‌డ్యాంలలో నీరు లేక బోరుబావులు ఎత్తిపోయే పరిస్థితికి చేరాయి. తర్వాత వర్షాలు నిరంతరంగా కురుస్తుండటంతో వరదనీరు చేరి చెక్‌డ్యాంలు నిండాయి. పెద్దవాగు, కప్పలవాగులపై వేల్పూర్ మండలంలో 18 గ్రామాలు ఉండగా సుమారుగా పది చెక్‌డ్యాంలు ఉన్నాయి. వీటికి తోడు మిగతా గ్రామాలకు సైతం చెక్‌డ్యాంలలో నిల్వ ఉండే నీటివల్ల భూగర్భజలాలు అందుతాయి. వర్షాకాలంలో ఒక్కసారి వరద ప్రవహిస్తే ఖరీఫ్ పంటకు సరిపోయేంత నీరు బోరుబావులలో చేరుతుంది. చెక్‌డ్యాంలు నిర్మించడం వల్ల వాటిలో నిల్వ ఉండే నీటితో ఎండాకాలం వరకు బోరుబావుల్లో నీరు పుష్కలంగా లభిస్తుంది. మండలంలో సుమారు ఎనిమిది వేల బోరుబావులు ఉంటాయాని సమాచారం. వ్యవసాయమంతా బోరు బావులపైనే ఆధారపడి సాగుతుంది. ఎట్టకేలకు చెక్‌డ్యాంలు నిండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



వేల్పూర్ వద్ద నిండుకుండలా మారిన చెక్‌డ్యాం

హాస్టల్ సమస్యలను పరిష్కరించాలి



షబ్బీర్‌అలీకి వినతిపత్రం అందిస్తున్న సుభాష్ జాదవ్



బాధితులతో మాట్లాడుతున్న షబ్బీర్‌అలీ

నిజామాబాద్‌అర్బన్: నగరంలో ప్రభుత్వ మహిళ వసతి గృహంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎస్టీ సెల్ నగర అధ్యక్షుడు సుభాష్‌జాదవ్ కోరారు. ఈమేరకు ఆదివారం ఆయన నగరంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌజ్‌లో ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీని కలిసి వినతిపత్రం అందజేశారు. వసతిగృహం శిథిలావస్థకు చేరిందని, డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానంగా మారిందన్నారు. షబ్బీర్‌అలీ స్పందించి హాస్టల్‌ను తనిఖీ చేసి, సమస్యల పరిష్కారానికి కృషి చేసామన్నారు.

నిందితుడిని శిక్షించాలి..

ఖలీల్‌వాడి: నగరంలో ఇటీవల బాలికపై అత్యాచారం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని బాధిత కుటుంబ డిమాండ్ చేశారు. ఈమేరకు వారు ఆదివారం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీని కలిసి, ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే షబ్బీర్‌అలీ సీపీకి ఫోన్‌లో మాట్లాడి నిందితుడిని కఠినంగా శిక్షపడేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా శిశుసంక్షేమ అధికారిని ఫోన్లో మాట్లాడి బాధితులకు తక్షణ సాయం అందించాలని ఆదేశించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానన్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి



షబ్బీర్‌అలీతో మాట్లాడుతున్న నాయకులు

ఖలీల్‌వాడి: ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఎరుకుల గిరిజన హక్కుల ఐక్య పోరాట సాధన సమితి (కుర్రు) నాయకులు కోరారు. ఈమేరకు ఆదివారం సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోనేరు సాయికుమార్ నగరంలోని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీని కలిసి, విన్నవించారు. అలాగే ఏకలవ్య కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. గిరిజన నాయకులు తదితరులు ఉన్నారు.

నగరంలో వైద్యశిబిరం



నిజామాబాద్‌నాగారం: వినాయక్‌నగర్‌లోని లిటిల్ స్కాలర్స్ స్కూల్‌లో ఆదివారం గౌతమి మహిళ వినియోగదారుల సంఘం, జిల్లా పద్మశాలి మహిళా సంఘం, లయన్స్‌క్లబ్ సహకారంతో ఉచిత గుండెవైద్యశిబిరం నిర్వహించారు. మేయర్ నీతూకిరణ్ శిబిరాన్ని ప్రారంభించి, మాట్లాడారు. శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంఘ వ్యవస్థాపకురాలు గుజ్జరాజేశ్వరి, గుడ్ల చంద్రబాగ, రాపెల్లి గురుచరణం, పుల్గం హన్మాండ్లు, స్కూల్ యజమాన్యం విజయవర్ధన్, హర్షవర్ధన్, శైలవర్ధన్, శాలిని హార్ట్ హాస్పిటల్ వైద్యులు కళ్యాన్ కూరపాటి, కార్తీక్, సుభాష్, పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం



నిజామాబాద్‌అర్బన్: నగరంలో ఆదివారం అమావాస్య సందర్భంగా శ్రీ వాసవి అన్నపూర్ణ సేవా సమితి, అమావాస్య సంఘం ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం నిర్వహించారు. అధ్యక్షుడు బెజుగం హనుమాండ్లుగుప్తా, ఉపాధ్యక్షులు నార్ల రమేష్, కజ్జపు నరేందర్‌గుప్తా, ప్రధాన కార్యదర్శి పడకంటి రాజుగుప్తా, కోశాధికారి ముక్క సాయికిరణ్ గుప్తా, ఉపాధ్యక్షులు సిక్కిమిల్ల రాజేశ్వర్ నర్సింలు, మల్లేశం రవీందర్, మకరంద్, సంతోష్, నంగునూరు ప్రకాశం గుప్త, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

మనవత సదన్‌లో అన్నదానం



డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని మానవత సదన్‌లో ఆదివారం టీజీఎస్‌పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ రవీందర్ తన పుట్టినరోజు సందర్భంగా చిన్నారులకు అన్నదానం నిర్వహించారు. అంతకుముందు పిల్లలకు పుస్తకాలు, పెన్నులు, పండ్లు, కేకులు పంపిణీ చేశారు. అనంతరం పిల్లలతో కలిసి భోజనం చేశారు. సదన్ పిల్లలకు సాయం చేయడానికి ఎల్లప్పుడు ముందుంటానని రవీందర్ తెలిపారు. ఏఈ సాయిలు, సిబ్బంది, సదన్ కేర్ టేకర్ రమేష్ ఉన్నారు.

ఉత్తమ విద్యార్థులకు సన్మానం



ఖలీల్‌వాడి: నగరంలోని లిమ్రా గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నీట్‌లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, ఎస్సెస్సీ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ సన్మానించారు. కార్యక్రమంలో షహీన్ అకాడమీ ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నియామకం


రామ్మోహన్‌రావు

నిజామాబాద్‌నాగారం: డ్రగ్స్, గంజాయి తదితర మాదక ద్రవ్యాలను నివారణకు 'నషా ముక్తి భారత్' జిల్లా కమిటీని ఇటీవల కలెక్టర్ ఏర్పాటు చేశారు. చైర్మన్‌గా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, సభ్యులుగా సీపీ, మహిళా శిశు సంక్షేమ అధికారిణి, వైద్యాధికారులు ఉండగా ఇటీవల సభ్యులుగా తనను నియమించినట్లు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామ్మోహన్‌రావును ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లా సైక్లింగ్ సంఘం సమావేశం



నిజామాబాద్‌నాగారం: నగరంలో ఆదివారం నిజామబాద్ జిల్లా సైక్లింగ్ సంఘం ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్‌లో జరగనున్న ఖేలో ఇండియా సౌత్ జోన్ మహిళల సైక్లింగ్ పోటీల నిర్వహణపై సమావేశంలో చర్చించారు. ఇటీవల జిల్లా కార్యదర్శి భూలోకం విజయకాంత రావు రాష్ట్ర సైక్లింగ్ సంఘం ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఆయనను సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు కృపాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు సుబేదార్ రాజకుమార్, నర్సింగ్ రావు, రాకేష్‌కుమార్, నరేష్ కుమార్, మల్లేష్, శరత్ కుమార్‌గౌడ్, శ్రీధర్ రావు, చంద్రశేఖర్, గద్దం రవి పాల్గొన్నారు

పోరాటాలే ప్రభుత్వాలను కదిలిస్తాయి



ఖలీల్‌వాడి: ప్రజా సమస్యలపై పోరాటాలే ప్రభుత్వాలను కదిలిస్తాయని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు అన్నారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం నగర పార్టీ కార్యకర్తల విస్తృత సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై పోరాటాల ద్వారా మాత్రమే ప్రభుత్వాలను వంచగలుగుతామని అన్నారు. పేదలకు అవసరమైన కూడు, గూడు, గుడ్డ కల్పించడంలో ప్రభుత్వాలు సరైన విధానాలు అనుసరించకపోవడంతో ఉపాధి అవకాశాలు తగ్గిపోయి పేదరికం పెరిగిపోతుందన్నారు. నాయకులు వెంకట్‌రాములు, సుజాత, రాములు, అనసూయ, లక్ష్మీ, గోవర్ధన్, శంకర్ ఉన్నారు.

మాదిగ ఉద్యోగుల సంబురాలు



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ఆర్అండ్‌బీ గెస్ట్ హౌజ్‌లో ఆదివారం మాదిగ ఉద్యోగుల సంఘం నాయకులు సంబురాలు నిర్వహించారు. ఇటీవల ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు ఇవ్వడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. వర్గీకరణ కోసం ఏళ్లుగా చేసిన పోరాటాలు ఫలించాయని వారు తెలిపారు. వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ ఎంతో శ్రమించారన్నారు. సంఘం నాయకులు గద్దల రమేష్, మారుతి, తెడ్డు గంగారాం, సహదేవ్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



సిరికొండ : రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సిరికొండ కేజీబీవీకి చెందిన ముగ్గురు విద్యార్థినులు ఎంపికైనట్లు పీఈటీ స్వప్న ఆదివారం తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబర్చిన కె సంధ్య, బి మౌనిక, బి అంజలి 400 మీ. పరుగు పందెం పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. విద్యార్థినులను ప్రిన్సిపాల్ పర్వీన్ బేగం, ఉపాధ్యాయులు అభినందించారు.

రోడ్లపై గుంతల పూడ్చివేత

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జర్నలిస్టు కాలనీలో ఆదివారం కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో 'స్వచ్ఛ కాలనీ–సమైక్య కాలనీ' కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కాలనీలోని రహదారులపై ఏర్పడిన గుంతలను పూడ్చివేశారు. పరిసరాలను శుభ్రం చేశారు. కమిటీ ప్రతినిధులు సుంకే శ్రీనివాస్, భూమన్న తదితరులు పాల్గొన్నారు.

అల్లె రామస్వామి సంస్మరణ సభ



నిజామాబాద్‌నాగారం: నగరంలోని మార్కండేయ కల్యాణ మండపంలో ఆదివారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నాయకులు అల్లె రామస్వామి సంస్మరణ సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి సంఘ నాయకులు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. జిల్లా సంఘం గౌరవ అధ్యక్షుడు దీకొండ యాదగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్గం హన్మాండ్లు, ప్రధాన కార్యదర్శి అవదూత దశరథం, కోశాధికారి గుడ్ల భూమేశ్వర్, నగర సంఘం అధ్యక్షులు గుజ్జేటి వెంకట్ నర్సయ్య, ప్రధాన కార్యదర్శి ఎనగందుల మురళి, కైరంకొండ విట్టల్, రాపెల్లి గురుచరణం, బింగి ప్రకాష్, చంటయ్యా, సిరిగాద ధర్మపురి, దాసరి గుండయ్య, రాపెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

వర్ని: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ ఆరోపించారు. చందూరు మండల కేంద్రంలో ఆదివారం పార్టీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అకాల వర్షాలకు నష్టపోయిన పంటలకు పంట నష్టపరిహారం ఇస్తామని చెప్పి కాంగ్రెస్ నాయకులు ఇప్పటివరకు ఇవ్వకుండా మొఖం చాటేస్తున్నారన్నారు. రైతులకు, కౌలు రైతులకు, రైతు కూలీలకు ఒక్కరికి కూడా ఇప్పటివరకు రైతుబంధు పైసలు ఇవ్వలేదన్నారు. రుణమాఫీ కానీ రైతులు ఎవరిని అడగాలో తెలియక నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్, కామారెడ్డి జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, మండల అధ్యక్షుడు విఠల్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అర్కల సాయిరెడ్డి, మాజీ ఎంపీటీసీ నరెడ్ల నర్సింలు, మండల ప్రధాన కార్యదర్శులు గణేష్‌సింగ్, చరణ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు రాజు రెడ్డి, సుమంత్‌రెడ్డి, సాహిత్‌రెడ్డి, తోట రాజు, గాండ్ల శ్రీనివాస్, కృష్ణమూర్తి, షకీల్ పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	72,400	వెండి (కిలో)	89,000
22 క్యారెట్స్	67,710		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	30	50	గాజరుగడ్డ	40	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	50	70
బీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	35	50	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	80	100	గోబిగడ్డ	25	50
కాకరకాయ	30	50	గోబిపువ్వు	40	60
వంకాయ	50	70	బీట్‌రూట్	35	60
పాలకూర	70	90	కరివేపాకు	50	70
మెంతికూర	50	80	చామగడ్డ	60	80
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	90	చిక్కుడుకాయ	70	90
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	బడ్డీ (తెలుగు) - 1.35, 7.30 అరోన్ (హిందీ)- 4.30, 10.20
స్క్రీన్-2	కల్కి 2898 2డీ (తెలుగు) - 10.25, 1.30, 10.30 రాయన్ (తెలుగు) - 4.50, 7.40
స్క్రీన్-3	రాయన్ (తెలుగు) - 1.20, 10.45 కల్కి-2898 ఏడీ - 4.10, 7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	డెడ్‌పూల్-3డీ(తెలుగు)-10.00, 4.45, 10.30, - కల్కి 2898 ఏడీ (3డీ తెలుగు) - 1.00, శివంభజే (తెలుగు) - 7.45
స్క్రీన్-2	శివంభజే (తెలుగు)- 10.50, 4.35, 10.20, బడ్డీ (తెలుగు)- 1.35, 7.20
స్క్రీన్-3	అరోన్ (హిందీ) - 10.20, 7.00, 10.10, విరాజి (తెలుగు) - 1.30, అలనాటి చంద్రుడు (తెలుగు) - 3.50
స్క్రీన్ -4	లారీ (తెలుగు)-10.05, రాయన్ (తెలుగు) - 1.50, తిరగబడరసామీ (తెలుగు) - 5.00, ఉషాపరిణయం (తెలుగు) - 7.35, యావరేజ్ స్టూడెంట్ నాని (తెలుగు) - 10.40
దేవి	రాయన్ (తెలుగు)
నటరాజ్	తిరగబడిరసామీ (తెలుగు)
విజయ్	కల్కి-2898 ఏడీ(తెలుగు)